అణు శాస్త్రవేత్త

డా॥ ఆకునూరి వెంకట రామయ్య

సమర్పణ :

మైనేని గోపాల కృష్ణ

ఎడమ నుండి కుడికి : డా.రామయ్య, యూ.స్. కాంగ్రెస్‌మన్ జిమ్ కూపర్, డా.హామిలిటన్ .

ఆచార్య డా.రామయ్య గారి రేఖా చిత్రం
చిత్రకారుడు:
శ్రీ శంకరనారాయణ సత్తిరాజు(శంకర్)

రామయ్య గారి సతీమణి
శ్రీమతి కృష్ణమయి షష్ఠిపూర్తి సందర్భంగా
శ్రీబాపు గీసిన వర్ణ చిత్రం.



అణు శాస్త్రవేత్త

డా॥ ఆకునూరి వెంకట రామయ్య

ఆకునూరి అణు పరిశోధన - మైనేని నివేదన

రచన :

గబ్బిట దుర్గా ప్రసాద్

సమర్పణ :

మైనేని గోపాల కృష్ణ

పర్యవేక్షణ :

ద్రోణవల్లి రామమోహన రావు

"అక్షరం లోకరక్షకం"

సరసభారతి

సాహిత్య సాంస్కృతిక సంస్థ - ఉయ్యూరు.

Anu Shastravetha

Dr. Akunuri Venkata Ramayya

By **GABBITA DURGA PRASAD**

First Edition: 20 ,October 2018

Copies: 500

Copy Right: Author

Price: Amulyam

Cover Design & Layout: Karri Sivaprasad

For Copies:

Gabbita Durga Prasad
President ."Sarasabharathi "
H.No: 2-405, Sivalayam Street
Near Raja gari Kota ,Vuyyuru - 65,
Krishna District . AP.
Ph: **08676-232 797**, Cell -**9989066375**
e-mail: gabbita.prasad @gmail. Com

Myneni Gopala Krishna
2227 Cecille Dr.
Huntsville, Alabama - 35803 USA
Ph: **+256 882 5586**
gmyneni008@gmail.com

Printed at

> If success is to be measured in terms of
> how many hurdles a person had to overcome ,
> prof. Akunuri venkata ramayya stands in the first row.
>
> **Dr. Booker T.** Washington,
> The famous African american educator

మాతృమూర్తికి
అంకితం

కీ.శే. శ్రీమతి **ఆకునూరి వెంకట సుబ్బమ్మ** గారు
(ఏప్రిల్ 16, 1921- ఫిబ్రవరి 1, 2002)

"నా ఉన్నతికై తాను కర్పూర కళికలా కరిగిపోయి, నేనేదో సాధించాలి అని కలలు కన్న, కని పెంచిన మా అమ్మకి, నే కనిపెట్టిన ఈ అణువంత ఆవిష్కరణ ఆమె కలలకు సాకారంగా అంకితమిస్తున్నాను.

ప్రేమాంజలితో
రామయ్య

My Mentor

Prof. Swami Jnanananda

Andhra University, Waltair

A rare classical saint and a great modern scientist. One of the greatest personages the world can truly be proud of has been Swami Jnanananda. Born on 5th December 1896, in Goraganamudi in West Godavari District of Andhra Pradesh, India, the son of Bhupathiraju Rama Raju and Sita Devi. Swami Jnanananda left for the Himalayas when he was 21. There he practiced yoga, studied Vedic literature and "transcended" into being a legendary saint. He wrote poems, commentaries on classical Vedic philosophy, even original masterpieces like Purna Sutras.

In 1927 he left India for Germany where he lectured on Vedic philosophy. However, he used his stay there to study mathematics and theoretical and experimental physics at the College of Science and Technology, Dresden. He then took up research in High Tension and X-Ray Physics at the Charles University, Prague, where he was awarded the degree of Doctor of Science.

At the beginning of World War II, he left Germany and reached England where he joined the University of Liverpool and did remarkable researches in Nuclear Physics, Spectroscopy of Beta-radiations. He was awarded a Ph.D. there. During this period he became Fellow of London's famous Institute of Physics and wrote a book on high vacuum.

At the peak of World War II, he was invited to the University of Michigan, Ann Arbor in the United States where he carried out important research work in Nuclear physics for three years.

He came back to India in 1947 and joined the National Physical Laboratory in Delhi. In 1954 he came to the Andhra University and did out standing research work in nuclear physics. He passed away in 1969.

“*The Saint & The Scientist*” is an outstanding book presenting for the first time to the Westem world the Swami's autobiography as well as a selection of his important spiritual, philosophical and scientific writings.

University Resources Press, Washington, D.C

మా మాట

సరసభారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ ఇప్పటికి 30 సుప్రసిద్ధ గ్రంథాలను ప్రచురించింది. అందులో నేను రాసినవి 18 ఉన్నాయి. వీటిలో " కేమోటాలజి పిత కొలచల సీతారామయ్య" మన ఆంధ్ర శాస్త్రవేత్త గురించి రాసినది . ఇప్పుడు అణు శాస్త్రవేత్త డా. ఆకునూరి వెంకట రామయ్య గారి పై వచ్చిన ఈ పుస్తకం నా 19వది, సరసభారతి ప్రచురిస్తున్న 31వ పుస్తకం. దీనికి సరసభారతికి అత్యంత ఆప్తులు, ఉయ్యూరువాసి ప్రస్తుతం అమెరికాలో నివసిస్తున్న శ్రీ మైనేని గోపాలకృష్ణ, ఆయన అర్ధాంగి శ్రీమతి సత్యవతి గార్ల సమర్పణలో, ఆర్ధిక సహకారం తో ఇప్పటికి 8 గ్రంధాలు ప్రచురించాము. ఇది వారి స్పాన్సర్ షిప్ లో వస్తున్న 9వ అమూల్యమైన పుస్తకం. వారిద్దరి సహకారానికి సరసభారతి సర్వదా కృతజ్ఞతలతో ఉంటుంది. శ్రీ రామయ్య గారు తమపై పుస్తకం మేము ప్రచురించటానికి అంగీకరించటం, వారు , వారి అర్ధాంగి శ్రీమతి కృష్ణమయి గారు నాకు ఫోన్ చేసి అభినందించి వారి కుటుంబం గురించిన విషయాలు ప్రాధమికంగా తెలియ జేశారు. రామయ్యగారి కుటుంబం విద్య, ఉద్యోగ వివరాలు, గ్రంథ రచన, ఇంటర్వ్యూలు మొదలైన విలువైన సమాచారం, విశేషాలతో పాటు అరుదైన ఫోటోలు మాకు అందజేయటం వలన ఈ రచన సాధ్యమైంది. శ్రీ గోపాలకృష్ణగారు నాకూ శ్రీ రామయ్య దంపతులకు మధ్య చక్కని ఆత్మీయ వాతావరణం ఏర్పరచి రచనకు విపులంగా దోహదం చేశారు. ఇందరి అమృత మూర్తుల సహకార ఫలితమే ఈ చిరు పొత్తం. నేటి యువతకు, శాస్త్ర పరిశోధకులకు రామయ్య గారి జీవితం, పరిశోధనలు కర దీపికగా ఉండాలన్న మా ప్రయత్నం సఫలీకృతమౌతుందని ఆశిస్తున్నాం .

- గబ్బిట దుర్గా ప్రసాద్ సరసభారతి అధ్యక్షులు

ఈ బుక్ లెట్ కు నేపథ్యం



Latest Periodic Table Element Found by
Dr. **Akunuri Ramayya** led Research Team Gets Name

...శీర్షికతో అమెరికాలోని "ఇండియా వెస్ట్" పత్రికలో ప్రచురింపబడిన ఆర్టికల్. దీన్ని శ్రీ మైనేని గోపాలకృష్ణ గారు నాకు మెయిల్ లో పంపితే, ఒక భారతీయ , ఆంధ్ర సైంటిస్ట్ అయిన డా. శ్రీ ఆకునూరి వెంకట రామయ్య గారి 117 వ నూతన మూలకావిష్కరణ విషయాన్ని సరసభారతి సాహితీ బంధువులకు తెలియాలనే సదుద్దేశంతో ఒక చిన్న వ్యాసంగా అంతర్జాలంలో రాశాను. దీనికి మంచి గుర్తింపు, స్పందన లభించింది. అది చూసి శ్రీ గోపాలకృష్ణ గారు దీన్ని విస్తృత పరచి ఒక బుక్ లెట్ గా అత్యంత నాణ్యతతో సరసభారతి తరఫున ప్రచురించాలని నిర్ణయించారు. రామయ్య గారిని నాకు ఫోన్ ద్వారా పరిచయం చేయించి, వారి విషయాలన్నీ తెలుసుకొనేట్లు చేసి , తాము కూడా విస్తృత సమాచారం సేకరించి నాకు పంపటం వలననే ఈ "అణు శాస్త్రవేత్త డా. రామయ్య" చిరు పుస్తకం తయారైంది. పైన తెలిపిన ఆంగ్ల పత్రికలోని వ్యాసం నాకు మైనేని గారు పంపక పోయి ఉన్నట్లయితే ఇంత గ్రంథం జరిగేది కాదు . శ్రీ గోపాలకృష్ణ గారు ఇంతటి విలువైన ఆర్టికల్ పంపి, ఇంతటి ఉత్తమ ఉన్నత పరిశోధకునిపై పుస్తకం తెచ్చే ప్రయత్నం చేసినందుకు వారి సౌజన్యానికి ధన్యవాదాలతో కృతజ్ఞతలు. ఈ ఆర్టికల్ వారు పంపి ఉండకపోతే, ఇంత అతి నూతన మూలకావిష్కరణ గురించి మనకెవ్వరికీ ఇంత త్వరగా, ఇంత విపులంగా తెలిసేదే కాదు. నాకూ ఇలాంటి ప్రతిభామూర్తి గురించి రాసే అదృష్టం కలిగినందుకు గర్వంగా ఉంది.

- గబ్బిట దుర్గా ప్రసాద్

అణు శాస్త్రవేత్త
డా॥ ఆకునూరి వెంకట రామయ్య

వేదభూమి భారతదేశం. వేదంలో విజ్ఞాన శాస్త్ర రహస్యాలెన్నో ఉన్నాయని మన నమ్మకం. మన మహర్షులలో ధన్వంతరి, చరక, సుశ్రుత, భరద్వాజాదులు గొప్ప శాస్త్రవేత్తలు మధ్యకాలంలో బ్రహ్మదత్త, ఆర్యభట్ట , భాస్కరాచార్య , ఆచార్య నాగార్జునుడు . ఆధునిక కాలంలో సర్ సి.వి.రామన్, జగదీశ్ చంద్రబోస్, సుబ్రహ్మణ్య చంద్ర శేఖర్, భాభా మొదలైన శాస్త్రవేత్తలు జగత్ప్రసిద్ధులు. ఆంధ్ర శాస్త్రవేత్తలలో శ్రీ కొలచల సీతారామయ్య, సూరి భగవంతం, యల్లాప్రగడ సుబ్బారావు, యలవర్తి నాయుడమ్మ, కె.ఎల్.రావు, ఎ.ఎస్.రావు మొదలైన వారు వివిధ రంగాలలో సుప్రసిద్ధులు. ఆంధ్ర విశ్వ విద్యాలయం లో అణుశాస్త్ర విభాగాన్ని ఆరంభించిన స్వామి జ్ఞానానంద గొప్ప శాస్త్రవేత్త. అందరూ మహామహులే.

కాని కొత్త మూలకం కనిపెట్టి పీరియాడిక్ టేబుల్ లో చేర్చిన భారతీయ శాస్త్రవేత్త, ఆంధ్ర శాస్త్రవేత్త ఇంతవరకు లేరు. ఆ లోటును తీర్చి అమెరికాలో అనేక పరిశోధనలు చేసి 'టెన్నెస్సిన్' అనే 117 వ మూలకం ఆవిష్కరించి అనేక పురస్కారాలు పొందిన వారు అసలు సిసలైన ఆంధ్ర అణు శాస్త్రవేత్త డా. ఆకునూరి వెంకట రామయ్యగారు. వీరివలన ఆంధ్ర దేశం, భారతదేశం మహత్తర గౌరవం పొందాయి. వారి జనన విద్యాభ్యాసాలు, పరిశోధనలు, రచనలు, పురస్కారాలు మొదలైన విశేషాలు తెలియజేసే ప్రయత్నమే ఈ చిరు పుస్తకం .

శ్రీ ఆకునూరి వెంకటరామయ్య గారి
జనన, విద్యాభ్యాసాలు

117వ నూతన మూలకాన్ని కనిపెట్టిన డా. శ్రీ ఆకునూరి వెంకట రామయ్య గారిది కృష్ణా జిల్లా ఉయ్యూరు దగ్గరున్న ఆకునూరు గ్రామమే. తండ్రిగారు శ్రీ వెంకటరావు గారు విజయవాడ లో మోటార్ అండ్

జనరల్ ట్రేడింగ్‌లో పని చేశారు. తల్లి శ్రీమతి వెంకట సుబ్బమ్మ గారు. ఈ దంపతులకు రామయ్యగారు 15.8.1938 న జన్మించారు. రామయ్యగారి తాతగారి పేరు శ్రీ ఆకునూరి వెంకటరామయ్య. అంటే రామయ్యగారికి తాతగారి పేరు పెట్టారు. తాతగారు ఆకునూరు నుండి గోదావరిజిల్లా కొవ్వూరు లోని ఆకునూరి వారికే దత్తత వెళ్ళారు. రామయ్యగారి తాత గారి సోదరులు గ్రామకరణంగా ఉండేవారు. తండ్రిగారు విజయవాడ లో ఉద్యోగం చేస్తున్నప్పుడు విజయవాడ చుండూరి వెంకటరెడ్డి ప్రభుత్వ మునిసిపల్ హైస్కూల్ లో సెకండరి విద్య నేర్చి 1952 లో ఎస్.ఎస్.ఎల్.సి., 1952 నుండి 1954 వరకు ఎస్.ఆర్.ఆర్.అండ్ సి.వి.ఆర్. కళాశాలలో ఇంటర్ చదివి ఉత్తీర్ణులయ్యారు. కుటుంబం లో రామయ్య గారే అందరికంటే పెద్దవారు . ఆయనకు ముగ్గురు తమ్ముళ్ళు, ముగ్గురు చెల్లెళ్లు ఉన్నారు. వీరిలో ఒక తమ్ముడు రాజారావు గారు స్వర్గస్తులయ్యారు . రెండవవారు శ్రీ హరికృష్ణ అమెరికాలోని టెన్నెస్సీ రాష్ట్ర వాటర్ కంట్రోల్ డిపార్ట్ మెంట్‌లో పని చేసి రిటైరయ్యారు. మూడోవారు శ్రీ వెంకటరమణ వాషింగ్టన్, డి.సి.లో యు.ఎస్.ఫెడరల్ గవర్నమెంట్ రెవెన్యూ సర్వీసెస్ లో సేవలందిస్తున్నారు . వీరిద్దరి విద్యా భాద్యత రామయ్యగారు వహించారు. రాజారావు గారి భార్య, పిల్లలు వాషింగ్టన్ డి.సి. లో నివసిస్తున్నారు. చెల్లెలు శ్రీమతి సీత గారు, (వీరి కుమార్తె వెంకటరమణగారిభార్య). చెల్లెల్లు అనూరాధ గారు, విజయవాడ, మచిలీపట్టణం హిందూ కాలేజీ(రిటైర్డ్), శ్రీమతి తాళ్లూరి రాజ్యలక్ష్మి గారు. చెల్లెలు శ్రీమతి సీత గారిని ఉయ్యూరు లో శ్రీ వేగరాజు సూర్యనారాయణ గారికి ఇచ్చి వివాహం చేశారు. రామయ్యగారు ఎ..వి. రామయ్యగా సుప్రసిద్ధులు .

ఉన్నత విద్యాభ్యాసం

ఆంధ్ర విశ్వ విద్యాలయం లో చదివి 1957 లో బి.ఎస్.సి. ఆనర్స్ డిగ్రీ, 1958 లో న్యూక్లియర్ ఫిజిక్స్ లో ఎం.ఎస్. సి.డిగ్రీ ఫస్ట్ క్లాస్ సెకండ్ రాంక్ లో అందుకున్న ప్రతిభాశాలి శ్రీ ఆకునూరి రామయ్య, అమెరికా వెళ్లి ఇండియానా యూనివర్సిటి లో 1964 లో పి.హెచ్.డి. సాధించారు.



పై ఫొటో- (ఎడమ నుంచి కుడికి) 1. రాజారావు (చనిపోయారు. వీరికి భార్యా పిల్లలు ఉన్నారు)
2.అనూరాధ (విజయవాడ), హిందూ కళాశాల నుంచి పదవీ విరమణ, మచిలీపట్నం.
3. సీత (వేగరాజు) 4.తాళ్ళూరి రాజ్యలక్ష్మి 5. హరికృష్ణ 6. వెంకటరమణ (తల్లి గర్భంలో ఉన్నారు)
పై వరుసలో- 1. రామయ్య గారు 2. తండ్రి గారు 3. తల్లి గారు (గర్భిణి)
క్రింది ఫొటో- రామయ్య గారి పెళ్లినాటి ఫొటో, తల్లి దండ్రులతో

రామయ్య గారి వివాహం - కుటుంబం

రామయ్యగారి సతీమణి శ్రీమతి కృష్ణమయి గారు. ఆమె శ్రీ డాక్టర్ పాలకొడేటి రామమోహనరావు (రాంబాబు)గారి కుమార్తె. వీరి తాత గారు డా.పాలకొడేటి గురుమూర్తిగారుస్వాతంత్ర్య సమర యోధులు.

(ఎడమ నుంచి కుడికి) 1. రాధిక (కుమార్తె) 2.శరత్ (కుమారుడు) 3. బ్రియానా (మనుమరాలు)
4. శ్రీమతి కృష్ణమయి 5. ప్రొఫెసర్ రామయ్య

కాలేజి చైర్మన్ . సుమారు శతాబ్దం క్రితమే రాజమండ్రి ఇన్నీస్ పేటలో కో-ఆపరేటివ్ బ్యాంక్ స్థాపించారు . రాజమండ్రి లో వీరేశలింగ ఆస్తికోన్నత పాఠశాలలోనూ ప్రభుత్వ కళాశాలలోను చదువుకున్నారు. రామయ్య గారు కృష్ణమయి గారిని 22.8.1965 న రాజమండ్రిలో వివాహం చేసుకొన్నారు. అప్పుడాయన వయస్సు 28, ఆమెకు 20. ఆమెకు మొదటి నుంచి సాంఘిక సేవాకార్యక్రమాలలో పాల్గొనటం చాలా ఇష్టం. రాజకీయ ప్రచారమూ ఇష్టమైన విషయమే. అర్థులకు సహాయం చేయటం ఆమెకున్న సహజ గుణం. శ్రీమతి కృష్ణమయి గారి ఇద్దరు సోదరీమణులలో 1. శ్రీమతి కస్తూరి రేవతి - భర్త శ్రీ కస్తూరి సుబ్బారావు గారు తుంబా రాకెట్ ప్రాజెక్ట్‌లో ఫిజిసిస్ట్ 2. శ్రీమతి కలిగొట్ల కృష్ణవేణి - భర్త శ్రీ డా. కలిగొట్ల గంగాధర్, ఎం.డి. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం లో ప్రముఖ వైద్యులు . కృష్ణమయి గారి ముగ్గురు సోదరులలో 1. శ్రీ గురుమూర్తిగారు (తాతగారి పేరు) రాజమండ్రిలో కుటుంబంతో ఆరోగ్యంగా ఉన్నారు. 2. కీ.శే.శ్రీరాజారావు గారు 3. కీ.శే. శ్రీ స్వయంప్రకాష్ గారు. రామయ్య గారి 29 వ ఏట రామయ్య గారి తండ్రి గారు తమ 54 వ ఏట 1966 లో చనిపోయారు. తల్లిగారు 82 వ

ఏట 2002 లో మరణించారు. భర్త మరణానంతరం విజయవాడలోనే ఉంటూ రామయ్యగారి సోదరీ సోదరుల సంరక్షణ బాధ్యత వహించి కుటుంబానికి అండగా ఉన్నారు. రామయ్య గారి తమ్ముడు శ్రీ రాజారావు మరణించిన తర్వాత ఆయన కుటుంబ బాధ్యత రామయ్యగారి తల్లిగారు వహించారు. కుమారుడు రామయ్యగారి వద్ద అమెరికాలో నాష్‌విల్ వచ్చి వెళ్తూ ఉండేవారు. సలహాలకు సంప్రదింపు లకు ఆమె పెట్టింది పేరు. తమ ఇంటి కొత్తకోడళ్ళు జీవితాలు తీర్చి దిద్దుకోవటానికి, కొత్త వాతావరణంలో సర్దుబాటుగా మెలగటానికి ఉపయోగపడే మంచి సలహాలనిచ్చి ఈనాడు మనం చెప్పుకొనే "కౌన్సెలింగ్" చేసేవారు. బయటి వారెవరైనా మొండి ఘటాలు ఉంటే వారిని తమ ఇంట్లోనే ఉంచుకొని, మంచి బుద్ధులు చెప్పి, మనసు మార్చుకొనేటట్లు విశ్వ ప్రయత్నం చేసేవారు. అందుకే ఆవిడగారంటే అందరికీ విపరీతమైన గౌరవం, మర్యాదా ఉండేవి.

వీరికి ఇద్దరు పిల్లలు. అమ్మాయి రాధిక బాల్‌రూమ్ డాన్సర్. ఆమెకు అమెరికాలో టెన్నెస్సీ రాష్ట్రం లోని నాష్ విల్ లో స్వంత స్టూడియో ఉంది. ఆమె ఏకైక కూతురు 14 ఏళ్ళ బ్రియానా 8 వ గ్రేడ్ లో ఉంది. " నా స్కూల్ వర్క్ కు కష్టపడి చదవటానికి, నిర్ణయాత్మకతకు మాతాతగారి ప్రభావం నాపై చాలా ఉంది", అని చెప్పుకుంటుంది మనుమరాలు బ్రియనా. కుమారుడు శరత్ ఇంజనీర్. ఆయన జార్జియా రాష్ట్రంలోని ప్రసిద్ధ అట్లాంటాలో కార్టర్ చిల్డ్రన్స్ క్లోదింగ్ కు ఇంటర్నెట్ బిజినెస్ కన్సల్టెంట్. రామయ్యగారి సోదరి శ్రీమతి సీత గారు ఉయ్యూరు కు చెందిన ఐ.టి.ఐ. డైరెక్టర్ చేసిన శ్రీ వేగరాజు సూర్యనారాయణ గారి భార్య. సూర్యంగారు శ్రీ వేగరాజు సుబ్బయ్యగారి కుమారులు. తమ్ముడు విజయరామారావు ఉయ్యూరు హైస్కూల్ లో నాకు సహాధ్యాయి. ఇలా ఆకునూరు, ఉయ్యూరు వియ్యమందుకున్నాయన్నమాట .

'టెన్నెస్సిన్' 117వ మూలకం ఆవిష్కరణ

అతిభార మూలకాల ఉనికిపై అత్యంత ఆసక్తి కల శ్రీ రామయ్య గారు నిరంతర పరిశోధనల ఫలితమే తాను ఈ ఘన విజయాన్ని సాధించగలిగానని చెప్పారు. అయితే అంతకు ముందు తమ విద్యా ప్రస్థానాన్ని గురించి స్వయంగా చెబుతూ రామయ్యగారు తాము 1954

లో విశాఖ పట్టణం వెళ్లి, ఆంధ్ర విశ్వవిద్యాలయం లో ఫిజిక్స్ మెయిన్ గా బి.ఎస్.సి (ఆనర్స్) చేశానని , న్యూక్లియర్ ఫిజిక్స్ లో ఎం.ఎస్.సి.లో అక్కడేచేరి చదివానని, ఆంధ్రాయూనివర్సిటీ లోన్యూక్లియర్ ఫిజిక్స్ శాఖ కు ఆద్యులు, ఆ శాఖాధిపతి, తమకు మార్గదర్శి (అడ్వైజర్) ప్రొఫెసర్ జ్ఞానానంద గారు అని గర్వంగా చెప్పారు. జ్ఞానానంద గారే తమను అమెరికాలోని ఇండియానా యూనివర్సిటీకి సిఫార్సు (రికమెండ్) చేశారని తాను వచ్చి అక్కడ చేరానని అన్నారు. ఇండియానా యూని వర్సిటిలో పి.హెచ్.డి, చేశానని, తమ పరిశోధనకు ప్రొఫెసర్ ఎల్.ఎం. లాంగర్ అడ్వైజర్ అనీ, తమ పరిశోధనాంశం (థీసీస్) "న్యూక్లియర్ స్ట్రక్చర్ " అంటే "అణు నిర్మాణం" అని తెలియజేశారు. తర్వాత తాము 1964 లో వాండర్ బిల్ట్ యూనివర్సిటీకి వచ్చామని, డాక్టర్ జోసెఫ్ హామిల్టన్‌తో కలిసి పరిశోధనలు చేశానని, ఆయన తనకు మంచి స్నేహితులని రామయ్య గారు ఆనందంగా చెప్పారు .

ఓక్‌రిడ్జ్ నేషనల్ లాబొరేటరి, రష్యాలోని ఫియద్రోవ్ లాబరేటరి ఫర్ న్యూక్లియర్ రియాక్షన్స్, కాలిఫోర్నియాలోని లారెన్స్ లివర్ మోర్ నేషనల్ లాబరేటరి, నాక్స్‌విల్ లోని యూనివర్సిటి ఆఫ్ టెన్నెస్సీ కి చెందిన రామయ్య, హామిల్టన్, 20 మంది రిసెర్చర్స్ కలిసి సాధించిన అతి నూతన మూలకం ఆవిష్కరణ ఇది. ఈ పరిశోధన ఎక్కువ భాగం రష్యాలో సాగిందని కారణం అక్కడ సైక్లోట్రాన్, రీకాయిల్ మాస్ సెపరేటర్ లు ఉండటమేనని రామయ్య చెప్పారు . ఒకటిన్నర సంవత్సరాల సుదీర్ఘ పరిశోధనాఫలితం ఇది అన్నారు .

2010 ఏప్రిల్ లో ఆవిష్కరింపబడి, ఆరేళ్ళ తర్వాత 2016 మార్చిలో 'టెన్నెస్సిన్' గా నామకరణం, Ts గా సింబల్ పొందిన ఈ కొత్త మూలకం జీవితకాలం 100 మిల్లి సెకన్లు. రేడియో యాక్టివ్ ఐసోటోప్ ఉన్న ఈ కొత్తమూలకాన్ని "హై ఎక్సైటేడ్ స్టేట్"లో అంటే అత్యధిక ఉత్తేజిత స్థితి లో తయారు చేశామని రామయ్య ఉవాచ. ఈ ఆవిష్కరణ 2000 సంవత్సరం లో సూపర్ హెవీ ఎలిమెంట్ అయి ఉండవచ్చు, దాన్ని కనుగొనవచ్చు అనే ముందస్తు ఊహ, అంటే ప్రిడిక్షన్‌తో ప్రారంభమైంది. కాని రామయ్యగారి బృందం ఇటీవలి సంవత్సరాలలోనే దీనిపై పరిశోధించి సాధించారు .

మూలకాలు - పీరియాడిక్ టేబుల్

అసలు మూలకం అంటే ఏమిటి ? ఎందుకు వాటిని క్రమపట్టికలో అమర్చాలి ? భౌతిక, రసాయనిక మార్పులద్వారా ఒక పదార్థాన్ని అంతకంటే మరింత సూక్ష్మ పదార్థంగా విభజించలేమో దాన్ని మూలకం (ఎలిమెంట్) అంటారు. మూలకాల సంఖ్య పెరిగిపోవటంతో మెండలీఫ్ వాటి ధర్మాలను బట్టి ఆవర్తన పట్టిక (పీరియాడిక్ టేబుల్) తయారు చేశాడు. దీనిలోని నిలువు వరుసలని గ్రూపులు అని, అడ్డవరసల్ని పీరియడ్‌లని పిలిచాడు. ఇది అంత సమగ్రం కాకపోవటం ఆధునికంగా పరమాణువు పై కొత్త విషయాలెన్నో కనుగొనటం జరిగింది. పరమాణు న్యూక్లియస్ లోని ధనావేశ కణాలను ప్రోటాన్‌లని వీటి సంఖ్యను పరమాణు సంఖ్య (అటామిక్ నంబర్) అని, న్యూట్రాన్లు, ప్రోటాన్ల మొత్తం సంఖ్యను పరమాణు ద్రవ్యరాశి అని, న్యూక్లియస్ చుట్టూ తిరిగే రుణావేశకణాలను ఎలక్ట్రాన్లు అని, "మూలకాల భౌతిక రసాయనిక ధర్మాలు వాటి ఎలక్ట్రానిక్ విన్యాసాలు" అనీ కనుక్కున్నారు. కనుక నవీన ఆవర్తన పట్టిక రూపొందించారు. దీనిలో 18 గ్రూపులు 7 పీరియడ్ లు ఉన్నాయి. బయటి కక్ష్య లోని ఎలెక్ట్రాన్ విన్యాసం ఒకే రకంగా ఉన్నవన్నీ ఒకే గ్రూపులలో అమర్చబడ్డాయి. 17 వ గ్రూపులో 7A హాలోజిన్ మూలకాలుంటాయి. ఇవే ఫ్లోరిన్, క్లోరిన్ బ్రోమిన్, అయోడిన్ మొదలైన మూలకాలు. హాలోస్ అంటే సముద్ర లవణం అని అర్థం. అంటే వీటిని సముద్ర లవణాలనుంచి రాబట్టారన్నమాట. ఈగ్రూపులో మూలకమయిన 'టెన్నెస్సిన్' నే రామయ్యగారు కొత్తగా కనిపెట్టింది. గ్రూపులో పైనుంచి కిందకు పోయే కొద్దీ మూలకాల రుణ విద్యుదాత్మక విలువ క్రమగా తగ్గుతుంది. మూలకం పరమాణువులో ఎన్ని ప్రధాన కక్ష్యలున్నాయో తెలిపే సంఖ్య అది ఏ పీరియడ్ కు చెందిందో తెలియజేస్తుంది. పీరియడ్ లో ఎడమ నుంచి కుడికి పోయినకొద్దీ మూలకాల రుణ విద్యుదాత్మకత విలువ క్రమంగా పెరుగుతుంది. దీనికి తోడు క్వాంటం మెకానిక్స్ వలన సైన్స్ లో గొప్ప విప్లవమే వచ్చింది. పరమాణువులలో ఉన్న ప్రతి ఎలెక్ట్రాన్ ను నాలుగు క్వాంటం సంఖ్యలతో గుర్తించవచ్చు. ఇందులో ప్రధాన క్వాంటం సంఖ్య ప్రధాన శక్తి స్థాయిని అంటే కక్ష్య సంఖ్యను తెలియ జేస్తుంది. కక్ష్యలలో ఎలెక్ట్రాన్ లు నిండే

క్రమంలో ఆవర్తన పట్టికలో పీరియడ్ లు ఏర్పడతాయి . ఉపశక్తి స్థాయిల క్రమం కూడా ఈ "ఆఫ్‌బౌ నియమం" (Aufbau Principle) తెలియ జేస్తుంది .

మూలకాలు s,p,d,f బ్లాకులుగా వర్గీకరించారు . ఎలెక్ట్రాన్ విన్యాసాలను బట్టి మూలకాలు ఈ నాలుగు బ్లాకులలో ఉంటాయి. హాలోజెన్ కుటుంబ మూలకాలు v 11/17 గ్రూపులో ఉండి, ఎలెక్ట్రాన్ విన్యాసం ns2np5 గా ఉంటుంది. s,p బ్లాకు మూలకాలను ప్రాతినిధ్య మూలకాలంటారు. మూలకాలలో పరమాణు సంఖ్యలాగా ద్రవ్యరాశి సంఖ్య స్థిరంగా ఉండదు. కొన్ని సందర్భాలలో ఒకే మూలకానికి చెందిన ఒకటి కంటే ఎక్కువ రకాలైన పరమాణువులు ఉండవచ్చు. ఒకే మూలకానికి చెందిన వేరు వేరు పరమాణువులలో సమాన సంఖ్యలో ప్రోటాన్లుఉండి, వేర్వేరు న్యూట్రాన్లు కలిగి ఉంటే, వాటిని 'ఐసోటోపులు' అంటారు. చాలామూలకాలు ప్రకృతిలో రెండు లేక ఎక్కువ ఐసోటోప్ ల మిశ్రమంగా కనిపిస్తాయి. హాలోజెన్ గ్రూప్ కు చెందిన క్లోరిన్ ప్రకృతిలో ద్రవ్యరాశి సంఖ్య 35,37 గల ఐసోటోప్‌లుగా దొరుకుతుంది. ఐసోటోప్ లు రసాయన, వైద్య రహస్యాలను చేదించటానికి ఉపయోగిస్తారు .

ఈ ప్రాథమిక విషయాలు తెలిస్తే రామయ్యగారి పరిశోధనల వివరాలు మనకు సులభంగా అవగాహన అవుతాయి. దీని తర్వాత అణుశక్తి గురించి కొంత తెలియాలి కూడా. న్యూక్లియర్ రియాక్షన్‌లను ఫలితంగా అణుశక్తి లభిస్తుంది. దీనివలన వచ్చే వేడిని స్టీంటర్బైన్ లలో ఉపయోగించి విద్యుత్తును అణు రియాక్టర్‌లలో ఉత్పత్తి చేస్తారు. న్యూక్లియర్ పవర్ ను న్యూక్లియర్ విచ్ఛిత్తి (ఫిషన్), న్యూక్లియర్ కలయిక (ఫ్యూజన్) న్యూక్లియర్ క్షయం (డికే) లద్వారా పొందుతారు, ఎక్కువగా పీరియాడిక్ టేబుల్‌లోని యాక్టినైడు మూలకాల ఫిషన్ ద్వారానే న్యూక్లియర్ పవర్ తయారు చేస్తారు. యాక్టి నైడ్ సిరీస్‌లో యాక్టినం, థోరియం, ప్రోటాక్టినం, యురేనియం నెప్ట్యూనియం, ప్లుటోనియం, అమెరికం, క్యూరియం, బెర్కిలియం , కాలిఫోర్నియం, ఐన్‌స్టీనియం, ఫెర్మియం, మెండలేనియం, నొబెలియం , లారెంసియం ఉన్నాయి. న్యూక్లియర్ డికే ను రేడియో ఐసోటోప్ దర్మోఎలెక్ట్రిక్ ఉత్పత్తికి వాడుతారు. ఫ్యూజన్ విధానం ఇంకా ప్రాథమిక దశలోనే ఉంది . న్యూక్లియర్ పవర్ వలన కర్బన ఉద్గారాలు చాలా తక్కువ వెలువడి



పర్యావరణానికి నష్టం కలిగించవు .

రామయ్యగారు సాధించిన 117 అనే 'టెన్నెస్సిన్' మూలకం సింథటిక్ కెమికల్ ఎలిమెంట్. మనకు తెలిసిన అతిభార మూలకాలలో రెండవది , పీరియాడిక్ టేబుల్ ఏడవ పీరియడ్ లో చివరి దానికంటే ముందున్న మూలకం.దీని ఆవిష్కరణను రష్యాలోని దుబ్నాలో రష్యన్-అమెరికన్ కొలాబరేషన్ 2010 ఏప్రిల్లో ఇటీవలే కనిపెట్టిన కొత్తమూలకంగా ప్రకటించింది . 2011 లో దీని నుండి సూటిగా ఐసోటోప్ లను సృష్టించి, వీరి పరిశోధనను పాక్షికంగా ధృవీకరించింది. ఇదే బృందం మళ్ళీ ప్రయోగం చేసి, 2014 మే లో జర్మన్-అమెరికన్ బృందం పరిశోధించింది. దీని తర్వాత ఇలాంటి కొత్తమూలకాలను పరిశీలించి విశ్లేషించే "జాయింట్ వర్కింగ్ పార్టీ ఆఫ్ ది ఇంటర్ నేషనల్ యూనియన్ ఆఫ్ ప్యూర్ అండ్ అప్లైడ్ కెమిస్ట్రి (ఐ.యు.పి.ఎ.సి.) మరియు "ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ ప్యూర్ అండ్ అప్లైడ్ ఫిజిక్స్" సంస్థలు 2015 డిసెంబర్ లో ఈ మూలకాన్ని గుర్తించి రష్యన్ అమెరికన్ టీంకు ప్రాధాన్యత నిచ్చింది. 2016 జూన్లో ఈసంస్థ పరిశోధకులు ఈ మూలకానికి అమెరికాలోని వారి రాష్ట్రం అయిన టెన్నెస్సీ పేరును మొదటిసారిగా 'టెన్నెస్సిన్' గా నామకరణం చేసినట్లు ప్రకటించింది. చిట్ట చివరగా 2016 నవంబర్ లో అధికారికంగా 'టెన్నెస్సిన్' పేరును స్వీకరించింది. ఆవిష్కరణ తర్వాత నామకరణం వరకు ఆరేళ్ళు యెంత సుదీర్ఘ ప్రయాణం ఉందో అర్థమయింది కదా .

'టెన్నెస్సిన్' మూలకం అస్థిర మూలకం. అయాన్లను ఇవ్వదు. హై ఆక్సిడేషన్ స్థితినీ పొందదు. దీని ద్రవీభవన , బాష్పీభవన స్థానాలు హాలోజెన్ల వాటినే పోలిఉంటాయి. అధిక రేడియో ధార్మిక పదార్థం,

అస్థిర లోహమూలకం కనుక కొన్ని యాటంస్ మాత్రమే తయారు చేయగలిగారు. కనుక ప్రస్తుతం దీని ఉపయోగం పరిశోధనలకు మాత్రమే పరిమితం. దీని ఎలెక్ట్రానిక్ కాన్ఫిగరేషన్ అంటే ఎలెక్ట్రాన్ అమరిక $5f^{14}6d^{10}7s^{2}7p^{5}$.

దీని అణు సంఖ్య (అటామిక్ నంబర్) 117, అణుభారం (అటామిక్ వెయిట్) 294. దీనికి ముందే 2002 లో రష్యాలోని దుబ్నాలో “జాయింట్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ న్యూక్లియర్ రిసెర్చ్” లో రష్యన్- అమెరికన్ సైంటిస్ట్ లు సింథటిక్ కెమికల్ ఎలిమెంట్ గా 118 అటామిక్ నంబర్ ఉన్న “ఒగనేసన్” తయారు చేసి” Og గా నామ్నీకరించారు . ఇది అత్యధిక అణుసంఖ్య, అణు ద్రవ్యరాశి (అటామిక్ మాస్) ఉన్న అధిక అణుధార్మిక శక్తి (రేడియో యాక్టివ్) మూలకం. అయినా ఇదీ అస్థిర మూలకమే. దీన్ని వాయువుగా గుర్తించి అలోహం (నాన్ మెటల్) అన్నారు .

పీరియాడిక్ టేబుల్ చరిత్రపై రామయ్యగారి స్పష్టత

పీరియాడిక్ టేబుల్ పై రామయ్యగారు స్పష్టతనిస్తూ ఇలా తెలియజేశారు. “మన ప్రకృతి నిర్మాణ సాధనాలు పరమాణువులు. అణువు మధ్యభాగంలో ధనాత్మకత కల కేంద్రకం అంటే న్యూక్లియస్, రుణ విద్యుదావేశమున్న “ఎలెక్ట్రాన్ క్లౌడ్” ఉంటాయి. భగవంతుడు



విద్యుదావేశం లేని అంటే విద్యుత్తుకు తటస్థ స్వభావం ఉన్న యాటంను సృష్టించాడు. మీ దగ్గర 1 శాతం ఎక్కువ ఎలక్ట్రాన్లు, నా దగ్గర 1 శాతం ఎక్కువ ధనాత్మక కణాలు న్యూక్లియస్ లో ఉన్నాయని భావిస్తే మన మధ్య ఆకర్షణ శక్తి దాదాపుగా సరిసమానంగా ఉండి, అది భూమి యొక్క బరువుకు సమానంగా ఉంటుంది . న్యూక్లియస్ లోని ప్రోటాన్లకు ధన విద్యుదావేశం ఉంటుంది. 1869 లో మొదటి ఆవర్తన పట్టిక-పీరియాడిక్ టేబుల్‌ను, డి.మెండలీవ్ అనే రష్యా శాస్త్రవేత్త ప్రచురించాడు. అప్పటికి లభించిన 62 మూలకాలను వాటి అణుభారం (అటామిక్ వెయిట్), రసాయనిక ధర్మాలు ఆధారంగా అమర్చాడు. పట్టికలో చాలా ఖాళీలు ఏర్పడ్డాయి. 1874-75లో కాల్షియం , టైటానియంల మధ్య ఉండే "స్కాండినేవియం" మూలకం కనిపెట్టబడింది . తర్వాత జింక్‌కు ఆర్సెనిక్ కు మధ్య ఉండే జెర్మేనియం, గాల్లియం ఎలిమెంట్ లు కనిపెట్ట బడినాయి .

'ఎలక్ట్రాన్‌ల అమరిక అంటే ఎలక్ట్రాన్ కాన్ఫిగరేషన్ ఆధారంగా నీల్స్ బోర్ శాస్త్రవేత్త, పీరియాడిక్ టేబుల్ లోని మూలకాల భౌతిక వివరణలను మొదటిసారిగా అందించాడు. 1922 లో కోపెన్ హాగన్ లోని "బోర్ ఇన్‌స్టిట్యూట్‌లో 'అణు సంఖ్య (అటామిక్ నంబర్)72 ఉన్న "హాఫ్నియం" మూలకం కనిపెట్టారు. కోపెన్‌హాగన్ (Copenhagen) కున్న లాటిన్ పేరే హాఫ్నియం. 1925లో "ఎలెక్ట్రాన్‌స్పిన్ (ఆత్మభ్రమణం)" పరిచయంతో ఎలక్ట్రానిక్ కాన్ఫిగరేషన్ యొక్క పీరియాడిసిటి అంటే ఆవర్తన ధర్మం పూర్తయింది. ఇదీ ఇప్పటివరకు ఉన్న పీరియాడిక్ టేబుల్ చరిత్ర". అని రామయ్యగారు తెలియజేశారు.

స్వరాజ్య పత్రిక సంపాదకునిచే

రామయ్య గారి (31 డిసెంబర్, 2016 నాటి) ఇంటర్వ్యూ

ఈ 117 మూలక ఆవిష్కరణం రామయ్యగారు తమ అంతర్జాతీయ సైంటిస్ట్ బృందం సహకారం తో సాధించిన గొప్ప విశేషం. కీ.శే. శ్రీఖాసా సుబ్బారావుగారు స్థాపించిన 'స్వరాజ్య' పత్రికలో, ప్రముఖ సంపాదకుడు, ఆస్ట్రో ఫిజిక్స్ లో డాక్టరేట్, గ్రావిటేషనల్ వేవ్స్ ఎక్స్‌పెరిమెంట్ సైంటిస్ట్, బ్లాక్ హెూల్స్ పై అవగాహన కలిగి, ఐన్‌స్టీన్ సాధారణ సాపేక్ష సిద్ధాంతం పై నిగ్గు తేల్చే కృషిలో మునిగి తేలుతున్న, ఫండమెంటల్ ఫిజిక్స్ లో

బ్రేక్‌త్రు ప్రైజ్‌ను వేరొకరితో కలిసి పొందిన, మొదటి గ్రావిటేషనల్ తరంగాలను గుర్తించిన లిగో టీం భాగస్వామి శ్రీ కరణ్‌జాని రామయ్య గారితో ముఖాముఖీ జరిపి ఆయన ఈనూతన ఆవిష్కరణ భారతదేశం లో న్యూక్లియర్ ఎనర్జీ టెక్నాలజీ, సైన్స్ విద్యావ్యాప్తి మొదలైన విషయాలపై ప్రశ్నించి సమగ్ర సమాచారం రాబట్టారు. ఒక గొప్ప శాస్త్రవేత్తను దాదాపు అంతే సమర్ధతగల సైంటిస్ట్ జర్నలిస్ట్ చేసిన ఇంటర్వ్యూగా ఇది అత్యంత ప్రాధాన్యత పొందింది. దాని సారాంశం మనకెంతో ప్రయోజనం కలిగిస్తుంది. ఇండియాలో సైన్స్ విద్యార్థులు ఆవర్తన పట్టిక అంటే పీరియాడిక్ టేబుల్‌లో సరికొత్త మూలకం గురించి తప్పక తెలుసు కోవాలి. ఇది 7వ గ్రూప్ మూలకం. కనుక ఆగ్రూప్‌కు చెందిన క్లోరిన్, బ్రోమిన్, అయోడిన్ , ఆస్తటిన్‌ల ఎలక్ట్రానిక్ నిర్మాణాన్నే కలిగి ఉంటుంది . కొత్తమూలకం ఈ గ్రూప్ లో చోటు చేసుకొన్నది కనుక 'టెన్నెస్సిన్' అని పేరు పెట్టామని, ఇవన్నీ హాలోజెన్ గ్రూప్ కు చెందినవి కనుక మూలకం పేరు చివర "ఇన్" ఉండటం ప్రత్యేకం . భారవాహిక మూలకాలను తయారు చేయటం వలన తరవాత మాజిక్ నంబర్‌ను గుర్తించవచ్చు. న్యూక్లియర్ షెల్ మోడల్ లో ప్రోటాన్ లేక న్యూట్రాన్ సంఖ్యలు 2, 8, 20, 28, 50, 82, 126 ఉన్నవాటినే మాజిక్ నంబర్ లు అంటారు. ఈ మాజిక్ నంబర్లున్న మూలకాలు అత్యంత స్థిరంగా ఉండి ఎక్కువ ఐసోటోప్ మార్పులు కలిగి ఉంటాయి .

ప్రోటాన్ లకు వీటి తర్వాత వచ్చే మాజిక్ నంబర్ ఎది? అనే ప్రశ్న రావటం సహజం. ఇప్పటిదాకా ప్రోటాన్ లకు చివరి మాజిక్ నంబర్ 82. మరి దీని తర్వాత? న్యూట్రాన్‌లకు చివరి నంబర్ 126. అందుకని దాన్ని అందుకోవాలనన్నదే తమ ప్రయత్నమని. దాన్ని సాధించగలిగితే అప్పుడు ఆ మూలకాలు అతి స్థిరత్వం కలిగివుండి వాటి జీవితకాలం చాలా ఎక్కువగా ఉంటుంది. వాటి వలన ప్రజలకు అనేక ప్రయోజనాలు చేకూరుతాయి . సాంకేతికంగా వీటి వినియోగం విస్తృతం. అందుకే కొద్ది సంఖ్యలోనే పరమాణువులు ఉత్పత్తి చేశామని, కాని రష్యాలో మాత్రం ఫ్యాక్టరీలలో అధిక సంఖ్యలో ఈమూలకాలను ఉత్పత్తి చేస్తున్నారని చెప్పారు. ఒకసారి మనం వాటిని తయారు చేస్తే వాటి ధర్మాలను తెలుసుకొనే అవకాశం కలిగి వాటిని న్యూక్లియర్ ఎనర్జీ , న్యూక్లియర్ మెడిసిన్ లలో ఉపయోగించవచ్చు .

'టెన్నెస్సిన్' మూలక ఉత్పత్తి గురించి వివరిస్తూ శ్రీ రామయ్య, బెర్కిలియం 249 టార్గెట్‌ను కాల్షియం 48బి తో బొంబార్డ్ చేయగా న్యూక్లియస్ లో ఏర్పడిన సంయుక్త ఆటం అత్యంత ఉత్తేజిత ఎనర్జీ పొంది కొంత నిర్దిష్ట సంఖ్యగల న్యూట్రాన్ లను ఆవిరి (ఇవాపోరేట్) చేస్తుంది . దీనివలన 'టెన్నెస్సిన్' మూలక ఉత్పత్తి జరిగి 117 అణు సంఖ్య పొందింది. కాల్షియం అటామిక్ నంబర్ 20, బెర్కిలియం నంబర్ 97 అవటం వలన ఈ రెండిటిని కలిపితే 117 వస్తుంది. అది ఒక్కోసారి 4 న్యూట్రాన్‌లను, మరోసారి మూడు న్యూట్రాన్‌లను ఆవిరి చేయటం వలన న్యూట్రాన్‌ల సంఖ్యలో తేడా ఉంటుంది. ఇలా ఈ మూలకం తయారైంది. దీనికి క్రాస్ సెక్షన్ అతి చిన్నది కనుక తమకు రెండేళ్ళ సమయం పట్టిందని, అందుకే 14 లేక 17 ఆటమ్స్ మాత్రమే తయారు చేయగలిగామన్నారు. భవిష్యత్తులో సూపర్ హెవీ ఫ్యాక్టరీ నిర్మాణం జరిగితే వేల సంఖ్యలో ఉత్పత్తి చేయగలమని, అదైనా మైక్రోగ్రాం పరిమాణంలోనే చేయగలమని చెప్పారు. విశ్వం లో సూపర్ నోవా ప్రేలుడు కు దీనికి కొంత పోలిక ఉందని ఇలాంటి భారమూలకాల ఆవిష్కరణకు చాలాకాలం పట్టవచ్చునన్నారు .

ఈ భార మూలకాల న్యూక్లియస్ స్థిరత్వం గురించి ముందు బాగా అర్థం చేసుకోవాలి. దీని తర్వాత వచ్చే స్థిర న్యూక్లియై గురించి, వాటి ధర్మాల గురించి ఊహించాలి. ఫిజిక్స్ ప్రయోగ శాస్త్రం కనుక చివరికి ఫలితాన్ని నిర్ణయించేది ప్రయోగమేకాని సిద్ధాంతం కాదు అని వీటి ఆవిష్కరణలో ఎదురయ్యే సమస్యలను రామయ్య తెలియజేశారు. అసలు ముఖ్య సమస్య సూపర్ హెవీ మూలకాలు తయారు చేయటమే. తర్వాత బీటా స్టెబిలిటికి దూరంగా న్యూక్లియర్లను తయారు చేయటం ఒక సమస్య . ఇప్పుడీ ప్రయోగాలు మిచిగన్ స్టేట్ యూనివర్సిటీలో ఎక్కువగా జరుగుతున్నాయని తాము వీటిలో కొన్నింటిలో పాల్గొన్నామని, ఈ సూపర్ హెవీ ఎలిమెంట్స్ కోసం ప్రయత్నిస్తున్న రష్యా పరిశోధనల లోనూ ఉన్నామని , అయితే ఇదంతా పూర్తికావటానికి చాలా సమయమే కాక ధనం కూడా ఖర్చవుతుందని చెప్పారు. తాము సాధించిన 'టెన్నెస్సిన్' మూలకం ఖరీదు కట్టాలంటే అనేక మిలియన్ డాలర్లలో ఉంటుంది అన్నారు. అంతడబ్బు సమకూర్చటం పెద్దగా కష్టమేమీ కాకపోయినా, తమకు ఈ మూలకం అకస్మాత్తుగా లభించటం విశేషం అన్నారు .

'ఇద్దరూ ఇద్దరే' డా. హామిలిటన్, డా. రామయ్య

ఆంధ్రప్రదేశ్ లో మొదలు పెట్టి ఇప్పటిదాకా ఆరు దశాబ్దాలుగా సాగిన తమ పరిశోధన సోపానాన్ని వివరిస్తూ డా. రామయ్య విశాఖపట్నం నుండి బ్లూమింగ్టన్ లోని ఇండియానా యూనివర్సిటికి వచ్చి, మూడున్నర ఏళ్ళ రికార్డ్ టైం లో పి.హెచ్.డి. పొందగలిగానని, ఆ తర్వాత టెన్నెస్సీ లోని నాష్విల్ లోఉన్న వాండర్ బిల్ట్ యూని వర్సిటికి వచ్చానని, ఈ మధ్య కాలంలో ఒక ఏడాది జర్మనీ, మరో యేడాది హాలండ్ లో , ఎన్నో వేసవులు హాలండ్‌లో, మరెన్నో సమ్మర్ లు ఓక్ రిడ్జి నేషనల్ లాబొరేటరి లోనూ , అర్గన్ నేషనల్ లాబ్ లోను , రోచెస్టర్ లలో గడిచిందని వివరించారు . నిజానికి రోచెస్టర్ లో చేసిన ప్రయోగాలే 117వ మూలకం టెన్నెస్సిన్ కోసం డోబ్రాలోనూ చేశామని ఈ విషయం లో "నేను ఒకరకంగా అదృష్ట వంతుడను " అని నవ్వుతూ చెప్పారు .

ఈ సుదీర్ఘ పరిశోధనా ప్రయాణంలో తనకు ఇష్టమైన ఫండమెంటల్ ఫిజిక్స్ లక్ష్యాన్ని సాధించటమే తమ ధ్యేయం అన్నారు. ఇండియాలో ఉన్నప్పుడే ఈ ఆలోచనా బీజం తనలో పడిందని, ఇందులో ఎలాంటి సమస్యలు ఎదురౌతాయో తనకు తెలుసునని, వాటిపైనే

పరిశోధన జరిపానని చెప్పారు. తాను న్యూక్లియర్ ఫిజిక్స్‌లో చేరే నాటికి అది నిజంగా కస్ప్ అంటే దంతాగ్ర స్థితిలో అంటే అంకుర స్థితిలో ఉందని దీనికి కారణం అప్పుడే అణు శక్తిని కనిపెట్టటం, నాన్ కన్జర్వేషన్ ఆఫ్ పారిటీ మొదలైన ఉత్తేజకర విషయాలుండటం వల్ల అమెరికా వచ్చి వాటిపై శోధన చేశానని తెలియ జేశారు .

అమెరికా ప్రభుత్వానికి విస్తృత సైన్స్ విధానం లేదని, అదే అమెరికాలో అతి పెద్ద సమస్య అన్నారు. దీనికి విరుద్ధంగా జర్మని మొదలైన దేశాలలో విస్తృత సైన్స్ విధానాలున్నాయని మెచ్చుకున్నారు. అమెరికాలో ఏడాది తర్వాత ఏడాది గడపటమే సరిపోతోందని బాధపడ్డారు. ఇదే పెద్ద సవాలుగా నిలిచింది.

ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎలాంటి సైన్స్ అడ్వైజర్ ను ఏర్పాటు చేసుకొంటారో తనకు తెలియదని కాని అలాన్ బ్రూమ్లి అడ్వైజర్‌గా ఉన్నప్పుడు మంచి సైన్స్ పాలసి ఉండేదని, ఆ తర్వాత తమకు ఆశాజనకంగా లేదని స్పష్టంగా చెప్పారు. సైన్స్ సంఘాలు పబ్లిక్‌కు సమాచారం అందించటంలో విఫలమయ్యాయని, తాము ఏమి సాధించామో ప్రజలకు అతిస్పష్టంగా, సూటిగా సరళంగా వివరించటం చాలా ముఖ్యమని రామయ్య చెప్పారు. పరిశోధకులు, శాస్త్రవేత్తలు తాము విశ్వ విద్యాలయాలకు, ప్రజలవద్దకు వెళ్లి తాము ఏం చేస్తున్నామో వివరించే ప్రయత్నాలు చేయాలని హితవు చెప్పారు. ఈ వివరాలన్నీ తెలిస్తేనే కదా అమెరికా కాంగ్రెస్ సభ్యులు , సెనేటర్లు బడ్జెట్ ఆమోదించేది అని ప్రశ్నించారు .కనుక వీరితోనూ , ప్రజలతోనూ తరచుగా మాట్లాడుతూ వారి దృష్టికి తీసుకు వెడితేనే సైన్స్ అభివృద్ధికి ఆర్థికంగానే కాక అన్నివిధాలా ప్రోత్సాహం లభిస్తుంది .

రెండేళ్ళ క్రితం తాము ఇండియా వెళ్లి బిర్లా సెంటర్ లో 200 మంది ప్రజలతో మాట్లాడామని రామయ్యగారు చెప్పారు. వారికి న్యూక్లియర్ రియాక్టర్ ఆటం బాంబ్ లాగా విస్ఫోటనం చెందదు అని తెలియనే తెలియదు. రియాక్టర్ ఒక సంక్లిష్ట పరిస్థితిలో ఉన్నప్పుడు అణు బాంబ్‌లాగా పేలి పోతుందని నమ్మారు . కాని అలా జరగనే జరగదు. అది చచ్చి పోతుంది, అంటే పని చేయకుండా ఆగిపోతుంది. రెండేళ్ళ క్రితం జపాన్‌లో యురేనియం పదార్థం సంపన్నమైనప్పుడు ఏమి జరిగిందో మనకు తెలుసు. అటామిక్ బాంబ్ కు ఈ ఎన్రిచ్‌మెంట్ 90 శాతం పైనే

ఉంటుంది. కాని న్యూక్లియర్ రియాక్టర్‌లో యెన్‌రిచ్‌మెంట్ 10 నుంచి 15 శాతం మాత్రమే ఉంటుంది. కనుక దీనిలో అణు ఇంధనం ఎప్పుడూ పేలిపోయేటంతటి క్రిటికల్ స్టేజ్‌కి రాదన్నమాట .

భారతదేశం "లిగో డిటేక్టర్", ఇండియన్ న్యూరో అబ్జర్వేటరీ వంటి భారీ ప్రాజెక్ట్‌లపై డబ్బు ఖర్చు చేయటం ఆ దేశానికున్న సామర్థ్యానికి నిదర్శనం అన్నారు. మహారాష్ట్రలో లిగో స్టేషన్ ఏర్పాటు గొప్ప అవకాశమని, తాము కూడా దాన్ని సద్వినియోగం చేసు కొంటామని, ఎన్నో న్యూక్లియర్ రియాక్టర్‌లు అక్కడ నిర్మించటం ఆశించదగిన, అభిలషించదగిన, అభినందించదగిన విషయం అన్నారు. అయితే ప్రజలకు బాగా అవగాహన కలిగించటమే పెద్ద సమస్య. వారికి రియాక్టర్‌లను ఎలా నియంత్రించాలో, కంట్రోల్ చేయకపోతే వచ్చే అనర్థాలపై వారికి బాగా అవగాహన కలిగించాలి. ప్రజలు విద్యావంతులై, కంట్రోల్ సెంటర్ లలో సరైన తగిన సాంకేతిక నిపుణులు ఉంటే ఇండియా భవితవ్యం న్యూక్లియర్ ఎనర్జీయే అవుతుందని, అంతేకాదు, భవిష్య ఇంధన మూలమై, అన్ని దేశాలకూ ఉపయోగపడుతుందని ఆశావహంగా చెప్పారు .

న్యూక్లియర్ రియాక్టర్ లు ప్రమాదకరమని భయపడరాదని వాటిని స్వాగతించాలని, గణాంకాలు పరిశీలిస్తే చెర్నోబిల్, ఫుకుషీమా న్యూక్లియర్ విపత్తులలో చనిపోయిన ప్రజల సంఖ్య వ్రేళ్ళపై లెక్కించ గలిగినంతగా అంటే చాలా తక్కువ అని ధైర్యమిచ్చారు. న్యూక్లియర్ ఎనర్జీ పై ప్రజలకు అనవసర భయాందోళనలు ఉండరాదని తేల్చారు .

మేధావులకు సరియైన స్థానం విశ్వవిద్యాలయాలు. అవే గొప్ప విద్యకు నిలయమై ఉత్తమ విద్యార్థులను తయారు చేస్తాయి బౌద్ధిక శక్తి సామర్థ్యాలకు భారత్ ప్రపంచం లోనే ప్రథమ స్థానంలో ఉంది . తన వద్దకు ఇండియా, చైనాలనుండి ఎక్కువ మంది విద్యార్థులు వచ్చి చేరుతున్నారని వారు అసాధారణ ప్రజ్ఞావంతులని, వారే నిజమైన విజ్ఞాన మూలాలని, యూనివర్సిటీలు వారి పరిశోధనలను ప్రోత్సహించాలని రామయ్యగారు అభిప్రాయపడ్డారు. అమెరికా యూనివర్సిటీలపై తమ అభిప్రాయం తెలియజేస్తూ, ఒకప్పుడు అక్కడ గొప్పవారు ఉండేవారని అప్పుడు పరిశోధనలు ఉన్నతస్థాయిలో ఉండేవని, ఇప్పుడు

శ్రీ రామయ్య గారి జన్మదిన సందర్భంగా ఈ చిత్రం.

పతనావస్థలో ఉన్నాయని చెప్పటానికి ఇబ్బందిగా ఉందన్నారు. ఇప్పుడు జాతీయ లాబ్స్ ఉన్నాయని తాను ఇండియాలో న్యూక్లియర్ సైన్స్ సెంటర్ సలహా బృంద సభ్యుడిగా ఉన్నానని, అలాంటి ఆదర్శమైన వాటిని ఏర్పరచటానికి చాలాకాలం పడుతుందనీ అయినా వాటి నిర్మాణం ఆవశ్యకమని చెప్పారు .

విధానాలలో మార్పులు తేవాలని చెబుతూ, భారతీయ యూనివర్సిటీలలో నేరుగా సైన్స్ బోధించటం లేదనీ , హైస్కూల్ స్థాయి వరకు బాగానే ఉందని కాని విద్యార్థులు కాలేజీలకు యూనివర్సిటీ లకు వచ్చాక వారి స్థాయి సరిగా లేదని, ఇదే కొన్ని యూనివర్సిటీలలో అందులో ముఖ్యంగా ఆంధ్రా యూనివర్సిటీలో ముఖ్య సమస్యగా ఉందన్నారు. ఫండమెంటల్ సైన్స్ ముఖ్యమైనదని, ఇంజనీరింగ్‌తో కలిపి దీన్ని బోధించాలని, అమెరికాలో బేసిక్ సైన్స్ కాసులు రాల్చదని, ఇప్పుడు అందరి చూపు నానో టెక్నాలజీ పై ఉందని, దీనికి కొంత ప్రాక్టికల్ సపోర్ట్ ఉండాలని ఈ రెండూ కలిసి నడవాలని, ఫండమెంటల్ సైన్స్ నేర్వనిదే దానిపై అనువర్తనాలు అంటే అప్లికేషన్స్ చేయటం కుదరదు అన్నారు. ఎలెక్ట్రాన్ ఆవిష్కరణ తర్వాత అది ప్రపంచం పై ఇంత ప్రభావం చూపిస్తుందని ఎవరూ ఊహించలేదని కనుక దేనికైనా కాలం కలిసిరావాలన్నారు .

డాక్టరేట్ చేస్తున్న విద్యార్థి నిరంతరం ప్రశ్నలను సంధించాలని , జవాబు చెప్పేవారికి అలాంటి ప్రశ్నలు ఉన్నాయా అని విస్తుపోవాలని చెప్పారు. ప్రపంచంలో తెలివి తక్కువ ప్రశ్నలు ఉండవు, తెలివి తక్కువ సమాధానాలు ఉంటే ఉండచ్చు అని చమత్కరించారు. తాను అందించే జ్ఞానం ఏమిటంటే అనేక క్షేత్రాలను చూస్తూ, భవిష్యత్తు ను ఊహిస్తూ ఎలాంటి ప్రశ్నలకు ఏవిధమైన సమాధానాలు చెప్పాలో తెలుసుకోవాలని, దీనికి ఎక్కువ శ్రమ పడాలని, అమెరికాలోను మిగిలిన దేశాలలోను అనేక అవకాశాలు వారికోసం ఎదురు చూస్తున్నాయన్న ఆశాభావం కల్పించి స్వరాజ్య పత్రిక ఇంటర్వ్యూ ముగించారు డా.ఆకునూరి రామయ్య గారు.

ఈ ముఖాముఖీ మనకు తెలియని, పరిచయంలేని ఎన్నో విషయాలను తెలియ జేసి , మనలనూ విజ్ఞాన ప్రజ్ఞావంతులను చేసింది కదా. రామయ్యగారి మూలకావిష్కరణలో ఎన్ని క్లిష్ట సమస్యలు ఎదుర్కొన్నారో, ఎన్ని అడ్డంకులు అధిగమించారో, ఎన్ని విషయాలను ఊహించి వాటికి సిద్ధాంత స్వరూపం కల్పించి , పరిశోధనలో వాటి నిగ్గు తేల్చి, అనుమానాలు నివృత్తి చేసుకొని, విమర్శల జడి వానను దాటి, ఇతరుల నకిలీల లీలలను నిరుత్తరం చేసి, చిట్ట చివరకు అంతర్జాతీయ సైంటిఫిక్ సమాజం (కమ్యూనిటి) అనుమతి పొందారో మనకు అర్థమవుతుంది. ఇదంతా చాలాకాలం పట్టే విధానం. తర్వాత దీనిపై జరిగే చర్చలలో దృఢనిశ్చయంతో ఆత్మ విశ్వాసంతో తమ విధానంతో మెప్పించారో, మూలకం పేరును ఒప్పించే నేర్పు, మధ్యలో వచ్చే రాజకీయాలకు అతీతంగా ఏవిధంగా వ్యవహరించారో మనకు అర్థమౌతుంది. ఇంతటి అవిశ్రాంత కృషి చేసినందువలననే రామయ్య గారికి ప్రపంచ వ్యాప్త కీర్తి లభించిందని తెలుస్తోంది .

రామయ్యగారి ఉద్యోగ సోపానం

డా. రామయ్యగారు 1964 వేసవిలో ఇండియానా యూనివర్సిటి రిసెర్చ్ అసోసియేట్, 1964-69లో వాండర్ బిల్ట్ యునివర్సిటిలో రిసెర్చ్ అసోసియేట్ , 1969 సమ్మర్‌లో కాలేజి టీచర్స్ సమ్మర్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్, 1969-70 లో వాండర్ బిల్ట్ యూని వర్సిటిలో సీనియర్ రిసెర్చ్ అసోసియేట్ మరియు లెక్చరర్, 1970-71 లో

వాండర్ బిల్ట్ యూనివర్సిటి

నెదర్లాండ్స్ లోని డెల్ఫ్ట్ టెక్నికల్ యూనివర్సిటి లో విజిటింగ్ ప్రొఫెసర్ , 1970-75 కాలం లో వాండర్ బిల్ట్ యూనివర్సిటి అసిస్టెంట్ ప్రొఫెసర్, 1972 సమ్మర్‌లో ఓక్ రిడ్జ్ నేషనల్ లాబరేటరి యూనిసార్ , 1975 లో ఒకనెల ఓక్ రిడ్జ్ లో, 1979-80లో వాండర్ బిల్ట్ యూనివర్సిటిలో ఫిజిక్స్‌లో అసోసియేట్ ప్రొఫెసర్,1981-82లో సెలవులో సీనియర్ అలెక్జాండర్ వాన్ హంబోల్ట్ ఫెలో, 1987 ఫాల్ సీజన్ లో సెలవులలో రోచెస్టర్ యూనివర్సిటిలో విజిటింగ్ ఫిజిక్స్ ప్రొఫెసర్ 1988-1994 వరకు వేసవి సెలవులలో ఆర్గాన్ నేషనల్ లాబ్‌లో ఫాకల్టి పార్టిసిపేషన్ ప్రోగ్రాంలో ఉన్నారు. 1980 నుండి ఇప్పటి వరకు వాన్డెర్ బిల్ట్ యూనివర్సిటి లో ఫిజిక్స్ ప్రొఫెసర్‌గా ఉన్నారు. రామయ్యగారి రిసెర్చ్ అసోసియేట్స్ జే.కే.హ్వాంగ్, యుజియోలువో. వీరి గ్రాడ్యుయేట్ విద్యార్థులలో డెన్నిస్ ఫాంగ్, కెలి, క్రిస్ గూడిన్ లున్నారు. రామయ్య గారి వద్ద 50 మంది విద్యార్థులు పి.హెచ్.డి. సాధించారు. చాలామంది పోస్ట్ గ్రాడ్యుయేట్‌లు అయ్యారు. భారతదేశం నుంచి ఫుల్ బ్రైట్ స్కాలర్ గా ఇటీవల వచ్చిన డా. బలభద్రుని రవిశంకర బాబు రామయ్య గారితో కలిసి మూడేళ్ళు పని చేశారు.

రామయ్య గారి రచనలు ప్రపంచమంతా 4వేలపైన లైబ్రరీలలో స్థానం పొందటం విశేషం. వారు రచించిన పుస్తకాలు, జర్నల్


Congressional Record

PROCEEDINGS AND DEBATES OF THE 114th CONGRESS, SECOND SESSION

WASHINGTON, WEDNESDAY, JULY 13, 2016

House of Representatives

HONORING DR. JOSEPH HAMILTON AND DR. A. V. RAMAYYA

HON. JIM COOPER

OF TENNESSEE

IN THE HOUSE OF REPRESENTATIVES

Wednesday, July 13, 2016

Mr. Speaker, I rise today to honor Vanderbilt University and two of its physics professors, Dr. Joseph Hamilton and Dr. A.V. Ramayya. Their research with an international team led to the discovery of element 117, tennessine, a new addition to the periodic table.

Their work was a collaborative effort by Vanderbilt, Oak Ridge National Laboratory, the University of Tennessee, the Flerov Laboratory for Nuclear Reactions in Russia and the Lawrence Livermore National Laboratory in California. The name was chosen to honor the contributions from our region. Tennessee is only the second U.S. state to have a namesake element.

After spending decades studying superheavy element research, the team's discoveries provide new evidence for the "island of stability." Tennessine will join three other newly discovered elements to fill the seventh row of the periodic table.

Drs. Hamilton and Ramayya are the best of the best, and they have made the Volunteer State proud. Their discovery will live forever in textbooks, and they have proven once more that science is a never-ending frontier.



పబ్లికేషన్స్ వందల సంఖ్యలో ఉన్నాయి. ముఖ్యంగా వారి 'కరిక్యులం విటే''(సి.వి) బహు విస్తృతంగా వందపేజీలకు మించి వందలాది పేపర్లతో బహు వివరంగా ఉంటాయి. అవి ఆరంగంలో పరిశోధన చేసేవారికి అత్యంత ఉపయుక్తంగా ఉండటం వలన ప్రపంచ వ్యాప్త ఖ్యాతి చెందాయి . రామయ్య గారి పరిశోధనా వ్యాసాలే సుమారు 1000 పైనే ఉంటాయి.

Fission And Properties Of Neutron-rich Nuclei - Proceedings Of The Sixth International Conference On Icfn6 Hardcover – Import, 16 Nov 2017 by Patrick Talou (Editor), Joseph H Hamilton (Editor), Akunuri V Ramayya (Editor)

ఫిషన్ విషయంలో, న్యూట్రాన్ లు అధికంగా ఉన్న న్యూక్లియైల నిర్మాణం, సూపర్ హెవీ మూలకాలు, ఆస్ట్రో ఫిజిక్స్, ఈ నూతన విషయాలపై వున్న పరిశోధనావకాశాలు సౌలభ్యాలు, థీరీ, ప్రయోగాలలో ఇటీవలి అభివృద్ధి, వాటివలన జరిగే భవిష్యత్తు పరిశోధనలను గురించి సవివరంగా వివరించే విలువైన గ్రంథం. ఇలాంటివి 1947 నుంచి నాలుగేళ్ళకొకసారి ప్రచురిస్తున్నారు. ఈపుస్తకం ఇటీవలే అంటే 2017 నవంబర్ 16 ప్రచురింపబడింది .

Perspectives in Nuclear Physics : Proceedings of the International Conference : Paradise Island , Bahamas .

Nov. 13-17, 1998, dedicated to Akunuri V. Ramayya on the occasion of his sixtieth birthday... Book

భర్త రామయ్య గారిపై భార్య
శ్రీమతి కృష్ణమయి అభిప్రాయం

"వర్క్ఎథిక్" అయిన తన భర్తకు అసాధ్యమేమీ లేదని రామయ్యగారి భార్య, ఉత్తమ గృహిణి శ్రీమతి కృష్ణమయి అన్నారు . తమ 51 ఏళ్ళ వైవాహిక జీవితంలో రామయ్యగారిని ఎప్పుడూ సీరియస్ సైంటిస్ట్‌గానే చూశానని భార్య శ్రీమతి కృష్ణమయి తెలియ జేశారు. రామయ్యగారు తెల్లవారుజామున 2గంటలకే లేచి లాబరేటరికి

వెడతారని, పరిశోధనలకోసం ప్రపంచమంతా పర్యటిస్తారని ముఖ్యంగా జర్మనికి చాలా సార్లు వెళ్ళారని , 1982 లో స్ప్రింగ్ సెమిస్టర్ అంతా అక్కడే గడిపారని గుర్తు చేసుకున్నారామె. తమ ఇద్దరు పిల్లలు పెద్దవాళ్ళు అయ్యారు కనుక తానిప్పుడు భర్తతో రిసెర్చ్ ట్రిప్ లకు వెడుతున్నానన్నారు. ఈ ట్రిప్ లలో అనేక దేశాలు చూసే అవకాశం కలుగుతోందని అవి తనకు చాలా ఉత్తేజంగా ఉంటున్నాయని రామయ్య గారు పని అంటే తీవ్రమైన భావావేశం, అభిరుచి ఉన్నవారని అంటారు .

తమ ప్రాంతంలో సమావేశాలు జరిగినపుడు వచ్చేవారికి ఆతిధ్యం ఇవ్వటం తమ దంపతులకు ఎంతో ఇష్టంగా ఉంటుందని, అలాగే ఇతర దేశాలలోనూ తమకు ఆత్మీయ ఆతిధ్యం లభిస్తుందని చెప్పారు .

రామయ్యగారి గౌరవ సత్కారాలు

పాక్షిక రిటైర్మెంట్లో ఉన్న 80ఏళ్ళ ఈ ఫిజిక్స్ ప్రొఫెసర్ శ్రీ ఆకునూరి వెంకటరామయ్యగారినీ, వాండర్ బిల్ట్ సహచరుడు హామిల్టన్నూ కలిపి ఈ యునివర్సిటి నూతన మూలకావిష్కరణకు గాను, ఆగస్ట్లో అమెరికన్ కాంగ్రెస్మన్ జిమ్ కూపర్ల చేత ఘనంగా సత్కరింపజేసింది. దీనితోపాటు ఇండియన్ అమెరికన్ సంఘమూ గుర్తించి సన్మానించింది. ఇటీవలే “ఇండియా దినోత్సవం” నాడు నాష్ విల్ ఇండియన్ అసోసియేషన్ కూడా సత్కారం చేసింది . ఆ సందర్భంగా ఐ.ఎ.యెన్. ప్రెసిడెంట్ హెతెల్ మెహతా “మా సమక్షంలో ఇంత గొప్ప సైంటిస్ట్ ఉన్నందుకు మేము అదృష్టవంతులం. ఇక్కడి భారతీయ సంతతికి గర్వకారణం డా.రామయ్యగారు. అతిసాధారణంగా, నిరాడంబరంతో మూర్తీభవించిన వినయ సౌజన్య సద్గుణ మూర్తిమత్వంతో అందరి హృదయాలను ఆకర్షిస్తారు, గెలుస్తారు, స్పర్శిస్తారు” అని శ్లాఘించారు. ఇండియన్ కమ్యూనిటి సీనియర్ సపోర్ట్ సర్వీసెస్ సంస్థ కూడా రామయ్యగారి కృషికి అభినందన సత్కారం చేసింది. ఐ.సి.ఎస్.ఎస్.ఎస్, సంస్థ వ్యవస్థాపక చైర్మన్ డా.ప్రమోద్ వాసుదేవ్ “వృత్తిలో నిబద్ధత రామయ్యగారి సుగుణం. వృత్తికి ఎంతటి న్యాయం చేస్తారో మిగిలిన విషయాలలోనూ అలాగే ఉంటారు. పదేళ్ళ క్రితం

ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్టణము

తండ్రిగారు మరణిస్తే, కుటుంబ బాధ్యత తీసుకొని తమ్ముళ్ళ అభివృద్ధికి కృషి చేశారు. తమ మనోభావాలకు తగిన అతి సాధారణ జీవితం గడుపుతూ, వృత్తికీ, కుటుంబానికి అంకిత భావంతో సేవలందిస్తున్న సత్పురుషులు డా. రామయ్య" అని మెచ్చుకున్నారు . ఆ సందర్భంగా జరిగిన ముఖాముఖీలో నిరంతర ప్రయోగ, పరిశోధనాశీలి రామయ్య గారు తాము ఆవిష్కరించిన కొత్తమూలకం 'టెన్నెస్సిన్' అత్యంత అస్థిర మూలకం అయినందున , పీరియాడిక్ టేబుల్‌లో స్థిర అటామిక్ నంబర్ ఉన్న హీలియం, ఆక్సిజన్ లాంటి మూలకాన్ని ఆవిష్కరించే ప్రయత్నం లో ఉన్నామని చెప్పారు . . "ఎంతకాలం లో కనుక్కోగలుగుతారు " అని ప్రశ్నిస్తే , "మరి కొన్నేళ్ళలోనే" అని ఆశావహంగా బదులిచ్చారు." ఇలాంటి ఆవిష్కరణలకు నిర్దేశ కాలపరిమితి అంటూ ఉండదు. నేనూ నా బృందం 120వ మూలకం తయారు చేసే ప్రయత్నంలో ఉన్నాం. దీనికి టైం టేబుల్ లేదు. ఎప్పుడు జరగాలో అప్పుడే జరుగుతుంది" అన్నారు చిరునవ్వుతో. తాను ఇప్పుడు కొందరు గ్రాడ్యుయేట్ విద్యార్థులతో కలిసి పని చేస్తున్నానని కానీ 2018 స్ప్రింగ్ సెమిస్టర్ తర్వాత పూర్తిగా రిటైరౌతానని తన మనో నిశ్చయాన్ని నిస్సంకోచంగా తెలిపారు. మనమంతా రామయ్యగారు విదేశాలలో అద్భుతాలు సాధిస్తున్నందుకు గర్వపడదాం. వారు త్వరలో కొత్తగా ఆవిష్కరించ బోయే మూలకం కోసం ఎదురు చూస్తూ స్వాగతిద్దాం ."లాంగ్ లివ్... డా. రామయ్య".

తమ పరిశోధనల విషయం ప్రస్తావిస్తూ శ్రీ రామయ్య 'రష్యాకు బెర్కిలియం లోహాన్ని సరఫరా చేసేందుకు యేవో కొన్ని అధికారిక

Graduation at Indiana Univ. 1964

సమస్యలు తప్ప పెద్దగా సమస్యలు ఎదుర్కోలేదు. వాళ్లకు ఎప్పుడు రేడియో యాక్టివ్ పదార్థం కావాల్సి వచ్చినా పేపర్ వర్క్ చాలా నిర్దుష్టంగా సరిగ్గా ఉండాలి . లేకపోతే వాళ్ళు దాన్ని స్వీకరించరు .సరైన పేపర్ వర్క్ లేకపోవటం వలన చాలా సార్లు పదార్థం రష్యా వెళ్లి తిరిగి రావటం జరిగింది. మళ్ళీ పంపాల్సి వచ్చేది . ఈ లోపు రేడియో యాక్టివ్ పదార్థం క్షీణత (డికే) చెంది ఖర్చులు తడిసి మోపెడయ్యేవి .

ఇదంతా సవ్యంగా జరిగితే మరొక రిసెర్చ్ ఫలితం నెరవేరిందన్న గొప్ప సంతృప్తి ఆనందం కలిగేది . 117 వ మూలకం బయటికి రాగానే అంటే కనిపెట్టగానే మా రెండు కుటుంబాల వాళ్ళూ ఎంతో సంతోషించారు , ఉత్సాహ ఉద్రేకాలకు లోనయ్యారు. టెన్నెస్సీ రాష్ట్రం నాష్ విల్ లోని తెలుగు సీనియర్ సపోర్ట్ సంస్థ, ఇండియా అసోసియేషన్, తెలుగు, కేరళ సంఘాలు , అనేకమంది సన్నిహిత మిత్రులు ప్రశంసల వర్షం కురిపించి ఘన సన్మానాలు చేసి అభినందించి, అభిమానించి నాకు గొప్ప ఉత్తేజాన్నిచ్చారు. టెక్సాస్ రాష్ట్రం లోని డల్లాస్ లో ఉన్న అమెరికన్ - తెలుగు సంఘం నన్నూ నాకుటుంబాన్నీ ఆత్మీయంగా ఆహ్వానించి పెద్ద ఎత్తున సత్కరించి అభిమానించారు. స్థానిక వార్తా పత్రికలు ఆరుగురు ప్రముఖ టెన్నెస్సియన్స్‌లో నన్నూ, హామిల్టన్‌నూ ఇద్దరినీ గుర్తించి ప్రముఖంగా వ్యాసాలు రాసి మంచి ప్రచారం చేశాయి. ఇండియాలో ఆంధ్ర విశ్వవిద్యాలయ ఫిజిక్స్ శాఖ డా. బెండపూడి మల్లికార్జునరావు గారి మార్గదర్శకం లో నన్ను ఘనంగా సత్కరించింది. ఆంధ్రరాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి ఏ రకమైన స్పందనా రాలేదు ” అని తెలియ జేశారు .

రామయ్యగారి 117వ మూలకం పరిశోధన గుర్తించి ప్రపంచ

వ్యాప్తంగా 300 వార్తాపత్రికలలో ప్రముఖంగా ప్రచురించి గౌరవిస్తే , ఇంతవరకు ఏ ఆంధ్రా సైంటిస్ట్ కాని, ఏ భారతీయ శాస్త్రవేత్త కాని సాధించని మూలకావిష్కరణ రామయ్యగారు చేశారన్న విషయం గురించి మన ప్రభుత్వాలకు పట్టకపోవటం దారుణం, సిగ్గుచేటు. డక్కన్‌హెరాల్డ్, ప్రత్యేకించి స్వరాజ్య మేగజైన్ లు మాత్రం రామయ్యగారి ఆవిష్కరణ ను ప్రచురించి రామయ్య గారితో విపులంగా ఇంటర్వ్యూ జరిపి, రామయ్యగారి పరిశోధనల గురించి విస్తృతంగా రాసి, ప్రచురించి, తమవంతు కర్తవ్యాన్ని చక్కగా నిర్వర్తించాయి. మిగిలిన పత్రికలు ఉదాసీనంగా ఉండటం ఆశ్చర్యకరం.

టెన్నెసీ రాష్ట్ర ఆరుగురు ప్రముఖులలో రామయ్య గారు ఒకరు

2016 లో మిడిల్ టెన్నెస్సియన్ లో వివిధరంగాలలో గత సంవత్సరం సాధించిన అద్భుత విజయాలు , సమాజం పై వారి ప్రభావం ప్రాతిపదికలపై 6 గురు ప్రముఖులను టెన్నెస్సియన్ ఎడిటోరియల్ బోర్డ్ ఎంపిక చేసి ప్రచురించింది . అందులో ఈస్ట్ టెన్నెసీ లోని ఓక్ రిడ్జ్ నేషనల్ లాబరేటరీస్ వాండర్ బిల్ట్ ఫిజిక్స్ ప్రొఫెసర్లు తాము నూతనంగా ఒక మూలకాన్ని ఆవిష్కరించి తమ రాష్ట్ర గౌరవార్థం 'టెన్నెస్సిన్' అని నామకరణం చేసిన శ్రీ ఆకునూరి రామయ్య హామిల్టన్ జంట సైంటిస్ట్ లు స్థానం పొందారు . దీన్ని Ts గా సంకేతించి పీరియాడిక్ టేబుల్ లో దాని స్థానం 117గా పేర్కొన్నారని అలాగే కాలిఫోర్నియాసైంటిస్ట్‌లు ఎలిమెంట్ 98 కనిపెట్టి తమ రాష్ట్రం పేరుతొ కాలిఫోర్నియంగా వ్యవహరించి Cf అని పెరుపెట్టారని తెలిపారు. హామిల్టన్ 1958లో

కుమార్తె రాధిక, శ్రీమతి కృష్ణమయి గారు, మనుమరాలు బ్రియానాల తాజా చిత్రం.

వాండీ లో కెరీర్ ప్రారంభిస్తే, శ్రీరామయ్య అందులోనే 1964లో టీచింగ్ ప్రారంభించారని, హామిల్టన్ ఓక్ రిడ్జ్ లోని జాయింట్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ హెవీ అయాన్ రిసెర్చ్ డైరెక్టర్ అని తెలియజేసింది .

అమెరికన్ కాంగ్రెస్ లో టెన్నెస్సీ రిప్రజంటేటివ్ జిమ్ కూపర్ , నాష్ విల్ మాజీ మేయర్ బిల్ పర్సల్, మాజీ స్టేట్ సెనేటర్ డగ్ హెన్రి మొదలైన ప్రముఖులు ఈ జంట ఆవిష్కరణను శ్లాఘించారు. “ ఇది మా రాష్ట్రానికి అతి మూలకమైన గౌరవం. ఈ విశ్వ నిర్మాణం లో కేవలం 120 మూలకాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. కాని అందులో ఏదీ మన రాష్ట్రంపేరుతో పిలవబడలేదు “అనికూపర్ ” నూతన మూలకం కనిపెట్టి మా రాష్ట్రం పేరు వచ్చేట్లు పిలవ బడటానికి ప్రపంచాన్ని ఒప్పించిన జో హామిల్టన్, రామయ్యగార్ల కృషి చిరస్మరణీయం” అని పర్సల్ రాశారు. కనుక వీరిద్దరికీ ఇది అపూర్వ అరుదైన గుర్తింపు, గౌరవం .

రామయ్యగారు పొందిన సత్కారాలు చాలా ఉన్నాయి. అమెరికన్ ఫిజికల్ సొసైటీ ఫెలో అయ్యారు. సిగ్మారే ప్రెసిడెంట్. అమెరికన్ కెమికల్ సొసైటీ, డివిజన్ ఆఫ్ న్యూక్లియర్ ఫిజిక్స్ లలో మెంబర్ . 1981-82 లో ఆన్ లీవ్ సీనియర్ అలెక్జాండర్ వాన్ హామ్బోల్ట్ ఫెలో అయ్యారు. డా.ఫిల్.యెన్ ఎస్‌టి అందుకున్నారు. రుమేనియాలోని బుఖారెస్ట్ కాసా యునివర్సిటి నుండి అనోరియా పొందారు. వర్జీనియా యూనివర్సిటి ఫిజిసిస్ట్ మొదటి లీనియర్ ఆక్సిలరేటర్ , కావెండిష్ టెక్నిక్ తో గ్రావిటేషన్ కాన్ స్టంట్ మొదలైన పరిశోధనలతో , అమెరికన్ ఫిజికల్ సొసైటీ ప్రెసిడెంట్ చేసి, నేషనల్ మెడల్ ఆఫ్ సైన్స్ అవార్డ్, పొందిన జెస్సీ వేక్ ఫీల్డ్ బీమ్స్ పేరిట సౌత్ ఈస్ట్ లో పది ప్రాంతాలలో కొత్త విషయం కనిపెట్టటానికి దోహదపడే రిసెర్చ్ చేసిన వారికి కాని, ఫిజిక్స్‌లో ఫండమెంటల్ ఇన్ సైట్ మొదలైన వాటికితోడ్పడిన వారికి కాని ప్రోత్సాహకంగా అందజేయటానికి ఏర్పడిన ప్రతిష్టాత్మక అవార్డ్ ను రామయ్యగారు 2006లో అందుకొన్నారు. తర్వాత వాండర్ బిల్ట్ యూనివర్సిటి ఉత్తమ భౌతిక శాస్త్ర బోధనా పురస్కారమిచ్చి సత్కరించింది . 2009 లో ఈస్టర్న్ కెంటకి యూనివర్సిటి గౌరవ డి.ఎస్.సి. అందించింది . 2010 లో గురు ఘాసీ దాస్ సెంట్రల్ యూనివర్సిటి కూడా డి.ఎస్.సి. అందించి సన్మానించింది. గే అండ్ రెబెక్కా సంస్థ ఫిజిక్స్ లో ఎక్సెలెంట్ టీచింగ్ కు ఫర్మన్ అవార్డ్ ఇచ్చింది .

1. At Oakridge National Lab
2. With Russian Collaborators
3 & 4 . Honorary Doctorate at Eastern Kentucky Univ.
5. At Gurugasidas Univ. 2011
6. In the Lab with Dr. Hamilton

Memorable Events



శ్రీ మైనేని గోపాలకృష్ణ గారికి రామయ్యగారితో పరిచయం

సరసభారతికి ఆత్మీయులు శ్రీ మైనేని గోపాలకృష్ణ గారు మొదటి సారిగా రామయ్యగారిని ఇండియానా యూనివర్సిటిలో చూశారు. తర్వాత ప్రొఫెసర్‌గా వాండర్ బిల్ట్ యూనివర్సిటిలో చూశారు. గోపాల కృష్ణగారు అడగకుండానే రామయ్యగారు సైన్స్ లైబ్రరీలో పార్ట్ టైం ఉద్యోగానికి రికమెండ్ చేశారు. వారి సౌజన్యం అంత గొప్పదని



రామయ్య దంపతులతో శ్రీ మైనేని గోపాలకృష్ణ, శ్రీమతి సత్యవతి గారు.

మైనేనిగారు మురిసిపోయి చెప్పారు. ఇదే తన లైబ్రేరియన్షిప్ ఉద్యోగానికి పునాదులేర్పరచిందని గోపాలకృష్ణ గొప్పగా చెప్పుకున్నారు. రామయ్య కృష్ణమయి దంపతులు తనను అతిధిగా చాలా పండుగలకు ఆహ్వానించారని తెలియజేశారు. వారి ఆతిథ్యం మరువరానిదని మెచ్చుకున్నారు. రామయ్య గారితో, వారి కుటుంబంతో శ్రీ గోపాలకృష్ణ గారికి ఉన్న అనుబంధం వారిమాటల్లోనే తెలుసుకొంటే మనకూ గొప్ప అనుభూతి లభిస్తుంది.

"నేను మొదటిసారి అమెరికా నుండి తిరిగి ఇండియా 1962 డిసెంబర్ నెలలో, దారిలో నాస్నేహితుడ్ని కలుసుకొనాలని బ్లూమింగ్టన్, ఇండియానా యూనివర్సిటికి వెళ్లగా, అతని అడ్రస్ కోసం ఇంటర్నేషనల్

స్టూడెంట్స్ సెంటర్‌లో వాకబు చేస్తే రామయ్యగారి అడ్రస్ ఇచ్చారు. అక్కడకు వెళ్లి రామయ్య గారిని అడిగితే వారికీ తెలియదని, వారి స్నేహితుడు, సహ డాక్టోరల్ విద్యార్థి శ్రీ కందుల సీతారామ శాస్త్రి (వీరు డాక్టరేట్ చేసి యూనివర్సిటి అఫ్ మస్సాచుస్సెట్స్, అమ్హెర్స్ట్ లో ఫిజిక్స్ డిపార్ట్మెంట్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తూ పరమపదించారు) గారితో పరిచయం చేసారు. వీరిద్వారా నాస్నేహితుని కలిసికొని తిరిగి ఇండియా వచ్చేసాను. రెండవసారి, నేను మరల ఏడు సంవత్సరాల తదుపరి 1969లో నా లైబ్రరీ సైన్స్ లో మాస్టర్స్ చేయటానికి టెన్నెస్సీ రాష్ట్రంలోని నాష్‌విల్ వెళ్లగా అక్కడ నా బావమరిది ప్రొఫెసర్ పరుచూరి మధుసూదన్ రావు గారి ద్వారా ప్రొఫెసర్ రామయ్య గారిని కలవడం జరిగింది. నామొదటి టర్మ్ నాకు అన్నీ A ననగ్రేడ్ లతో పాస్ అయ్యానని తెలిసి, రామయ్యగారు నాకు తెలియ కుండానే వాండెర్బిల్ట్ యూనివర్సిటి సైన్స్ లైబ్రేరియన్‌కి నన్ను పార్ట్ టైం జాబ్‌కు రికమెండ్ చేసి, నాతో లైబ్రేరియన్‌ను వెళ్లి కలవమని చెప్పారు. అప్పటికే రామయ్యగారు క్యాంపస్ ఫాకల్టీ లో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించారు . నేను వెళ్లి లైబ్రేరియన్ , పాల్ మర్ఫీని కలువగా వెంటనే "ప్రొఫెసర్ రామయ్య గారు మీ గురించి చెప్పారు" అని నాకు చదువుకు ఇబ్బంది లేని టైంలో జాబ్ ఇచ్చారు. మరియు సమ్మర్ లో ఫుల్ టైం జాబ్ , ఆఖరు టర్మ్ లో మిగిలిన ఒకే కోర్స్ తీసికొంటె మరల ఫుల్ టైం జాబ్ ఇచ్చారు . అదియు గాక సైన్స్ లైబ్రరీ రిపేర్ లో ఉన్నపుడు కొద్ది కాలం మూసివేస్తే నాకు డబ్బుకు ఇబ్బంది రాకుండా మెయిన్ లైబ్రరీ లోకి రెకమెండ్ చేసి ట్రాన్స్ఫర్ చేయించారు . లైబ్రేరియన్ పాల్ మర్ఫీ టెన్నెస్సీ స్టేట్ స్పెషల్ లైబ్రరీస్ మాగజైన్ కు ఎడిటర్ కూడా . నాకు అయన రికమండేషన్ ద్వారా ఇంకా గ్రాడ్యుయేట్ అవడానికి 3 నెలల ముందే నాకు కెంటక్కీ రాష్ట్రంలోని యునివర్సిటి ఆఫ్ లూయివిల్ లో ఫాకల్టీ రాంక్ పర్మనెంట్ జాబ్ ఆఫర్ చేసారు . అందువల్ల నేను సత్యవతి , నా ఇద్దరు కుమారులను ముందే స్టూడెంట్ వీసాలో ఉండగానే తీసికొని రావడానికి అప్పుడే వీసా రూల్స్ కూడా మార్చటం వలన వీలయింది . తరువాత అయితే వాళ్ళు రావడానికి ఇబ్బంది అయ్యేది. నాకు ఆర్థిక స్వాతంత్రానికి, లైబ్రేరియన్‌షిప్‌లో మొదటి అడుగు, పునాది పడటానికి ఈరకంగా రామయ్యగారు దోహదం చేసారు. మరియు, పండుగలకు , పబ్బాలకు

వారింటికి పిలచి, ఆదరించి ఆతిధ్యమిచ్చి, ఎంతో ఆప్యాయంగా కృష్ణమయి గారు చనువుగా ఉండేవారు. వారింటి సభ్యులలో నన్నొ ఒకరిని చేసి గౌరవించిన ఆత్మీయత ఆ దంపతులది. అది మామధ్య మరువరాని అనుబంధమైంది”.

అదీ ఆ దంపతుల సౌజన్యం . మైనేనిగారిని తమ ఇంటికి ఒక సారి వచ్చి వెళ్ళమని కోరగా అనారోగ్య సమస్య వల్ల వెళ్ళలేదు. ఈ ఆగస్ట్ లో అక్కడ వారబ్బాయి శ్రీ కృష్ణ ఒకటికి రెండుసార్లు తీసికొని వెళ్తానని చెప్పగా, ఇక్కడి నుంచి నా ప్రోత్సాహం కూడా తోడై , కృష్ణ గారు తీసుకు వెళ్ళగా వీరుంటున్న అలబామాలోని హంట్స్ విల్ (వేటపాలెం) నుండి రెండు గంటలు కారు ప్రయాణ దూరం లో ఉన్న టెన్నెస్సీలోని నాష్ విల్ (సర్వేపల్లి) కు వెళ్లి ఒక రోజు మళ్ళీ రామయ్య గారి కుటుంబ ఆత్మీయ ఆతిధ్యం పొంది, ఆనాటి మధురస్మృతులను జ్ఞప్తికి తెచ్చుకొని మధురానుభూతి పొందారు ఆ జ్ఞాన వయోవృద్ధులు.

నాష్ విల్ ప్రత్యేకత

సైంటిస్ట్ రామయ్యగారు టెన్నెస్సీ రాష్ట్రం లోని నాష్ విల్ పట్టణం లో కుటుంబం తో నివసిస్తున్నారు. ఈ పట్టణానికి కొన్ని ప్రత్యేకతలున్నాయి. ఇది టెన్నెస్సీ రాష్ట్ర రాజధాని . అమెరికన్ రివల్యూషన్ లో ఆర్మీ జనరల్ ఫ్రాన్సిస్ నాష్ పేరిట 1779 లో నిర్మింపబడింది . ఇక్కడ ప్రభుత్వ , ప్రభుత్వేతర విద్యా సంస్థలెన్నో ఉన్నాయి .“దక్షిణ హార్వర్డ్” గా ప్రసిద్ధి చెందిన “వాండర్ బిల్ట్ యూనివర్సిటి” ఈ పట్టణానికి శోభాయమానం. అమెరికా జానపద సంగీతానికి ముఖ్య భూమి నాష్ విల్. జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మ భూషణ్ శ్రీ సి .నారాయణ రెడ్డి గారు అమెరికా వచ్చినప్పుడు , 1981 వేసవిలో ప్రొఫెసర్ రామయ్యగారు, శ్రీ మైనేని గోపాలకృష్ణ గారి బావమరది ప్రొఫెసర్ పరుచూరి మధుసూదనరావు గారు సి.నా.రె.ను నాష్ విల్ కు ఆహ్వానించి నాష్ విల్ మేయర్ చేత “ఒక రోజు గౌరవ మేయర్ ” గా ప్రకటింప జేసి ఘన సన్మానం చేశారు. నారాయణ రెడ్డి గారి చేత ఆయన రచించిన ‘కర్పూర వసంత రాయలు ’ కావ్యాన్ని గానం చేయించి , లాంగ్ ప్లేయింగ్ ఆల్బం రికార్డ్‌గా ప్రచురించి, రెడ్డిగారి కవితా కర్పూర ఘుమఘుమలు విశ్వ వ్యాపితం చేశారు. ఇప్పుడు ఆంధ్రా సైంటిస్ట్ రామయ్యగారు ఇక్కడ నివాసం ఉంటున్నందున వారి పరిశోధన కాంతులతో, నాష్ విల్ మరీ ప్రాధాన్యత సంతరించుకొని భారతదేశం తోపాటు విశ్వపటంపై వెలుగులు చిమ్ముతోంది. Ts

రచయిత పరిచయం

పేరు గబ్బిట దుర్గా ప్రసాద్
జననం 27-6-1940, ఉయ్యూరు
తల్లిదండ్రులు గబ్బిట భవానమ్మ, మృత్యుంజయ శాస్త్రి
విద్య ఎం.ఏ., బి.ఎస్. సి., బి.ఎడ్.
వివాహం ప్రభావతి తో (21-2-1964)
ఉద్యోగం ఫిజికల్ సైన్స్ టీచర్, ప్రధానోపాధ్యాయుడు
కృష్ణా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు (1963-1998)
సాహితీ వ్యాసంగం-రచనలు, సరస భారతి అధ్యక్షులు.

స్వీయరచనలు 1. ఆంధ్ర వేదశాస్త్ర విద్యాలంకారులు 2. జన వేమన 3. దర్శనీయ దేవాలయాలు 4. శ్రీ హనుమత్ కథానిధి 5. శ్రీ ఆంజనేయ స్వామి మహాత్మ్యం 6. సిద్ధ యోగి పుంగవులు 7. మహిళా మాణిక్యాలు 8. పూర్వాంగ్ల కవుల ముచ్చట్లు 9. దర్శనీయ దైవ క్షేత్రాలు 10. గీర్వాణ కవుల కవితా గీర్వాణం (మూడు భాగాలు)11. దర్శనీయ ఆంజనేయ దేవాలయాలు 12. కేమోటాలజి పిత కొలచల సీతారామయ్య 13. దైవ చిత్తం 14. బ్రహ్మశ్రీ మద్దులపల్లి మాణిక్యశాస్త్రి గారి శతజయంతి కరదీపిక 15. ఆధునిక ప్రపంచ నిర్మాతలు- జీవితాలలో చీకటి వెలుగులు 16. షార్లెట్ సాహితీ మైత్రీ బంధం 17. అణు శాస్త్ర వేత్త డా.ఆకునూరి రామయ్య .

స్వీయ సంపాదకత్వంలో సరసభారతి ప్రచురణలు 1. జ్యోతిస్సంశ్లేషణం 2. ఉయ్యూరు ఊసులు 3. నవకవితా వసంతం 4. మా అక్కయ్య 5. ఆదిత్య హృదయం 6-త్యాగి పే"రెడీ"లు 7-శ్రీరామవాణి 8. మా అన్నయ్య 9-శ్రీసువర్చాలా వాయు నందన శతకం 10-శ్రీ సువర్చలా మారుతి శతకం 11. శ్రీ సువర్చలేశ్వర శతకం 12. వసుధైక కుటుంబం 13. సాహితీ స్రవంతి (సాహితీ మండలి తరపున)

నిత్యవ్యాసంగం సరసభారతి, శ్రీ సువర్చలాంజ నేయస్వామి బ్లాగుల నిర్వహణ, శ్రీ సువర్చలాంజనేయ స్వామి దేవాలయం వంశ పారంపర్య ధర్మ కర్త స్వామి సేవలో ధన్యత ,అనునిత్య సాహితీ వ్యాసంగం .

Anu Shastravetha

Dr. Akunuri Ramayya

ప్రొఫెసర్ హామిల్టన్, ప్రొఫెసర్ రామయ్య, Signing on periodic Table

Book Dedication Ceremony honoring Prof. Ramayya on his 60th Birth-day on Paradise Island, Bahamas .